ChimataMusic.com
Patha Patala Parnasala

# దిక్కులెన్ని దాటాడో సుందరాంగుడు

చిత్రం: రాజపుత్ర రహస్యం (1978)

పాడినవారు: సుశీల, జానకి

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత:

---

పల్లవి:

దిక్కులెన్ని దాటాడో సుందరాంగుడు

చుక్కలెన్ని మీటాడో గ్రంధసాంగుడు

దిక్కులెన్ని దాటాడో సుందరాంగుడు

చుక్కలెన్ని మీటాడో గ్రంధసాంగుడు

ChimataMusic.com
Patha Patala Parnasala

సరస మధుర శృంగార నాయకుడు నావాడే

అప్సరసల తనులతా వైణికుడు నావాడే

నవమదనుడు.. రసపురుషుడు.. ఈ మానవుడు మనవాడే!

దిక్కులెన్ని దాటాడో సుందరాంగుడు

చరణం 1:

నరుడైనా సురుడల్లే తోచినాడే

పెదవుల్లో సుధలెన్నో దాచినాడే

భువి నించి దివిదాకా వచ్చినాడే

ఎదిగెదిగి ఎద దాటి పోయినాడే

క్షణమైనా చాలే ఆ కౌగిలి

అమృతాధరుడైన అతనెంగిలి

క్షణమైనా చాలే ఆ కౌగిలి
అమృతాధరుడైన అతనెంగిలి

కృతి లేని బ్రతుకే శృతిలేని వీణ
మనసున్న మనిషే మనకన్న మిన్న

దిక్కులెన్ని దాటాడో సుందరాంగుడు
చుక్కలెన్ని మీటాడో గ్రంధసాంగుడు
దిక్కులెన్ని దాటాడో సుందరాంగుడు

చరణం 2:
విరహంలో మోహాలే తెచ్చినాడే
విరిశయ్య దాహాలే పెంచినాడే

ChimataMusic.com
Patha Patala Parnasala

మన్మధుడే మానవుడై పుట్టినాడే
స్వర్గంలో దేవతగా మెట్టినాడే

ఏమివ్వగలదాన నీ నరునికి
ఏమవ్వగల నీ మనోహరునికి

ఏమివ్వగలదాన నీ నరునికి
ఏమవ్వగల నీ మనోహరునికి

కృతి లేని బ్రతుకే శృతిలేని వీణ
మనసున్న మనిషే మనకన్న మిన్న

దిక్కులెన్ని దాటాడో సుందరాంగుడు

చుక్కలెన్ని మీటాడో గ్రంధసాంగుడు

దిక్కులెన్ని దాటాడో సుందరాంగుడు

గ్రంధసాంగుడు

సుందరాంగుడు

గ్రంధసాంగుడు

ChimataMusic.com

Patha Patala Parnasala